చాగల్లు రిజర్వాయర్

దగాపడ్డ వలస కార్మికులు

వీధిన పడ్డ వలస కార్మికులు

- వేతనాలు ఇవ్వకుండా గెంటేసిన యాజమాన్యం
- పనికి కుదిరించిన గుత్తేదారుడు పరార్
- అమలుకు నోచుకోని వలస కార్మిక చట్టం
- మామూళ్ల మత్తులో కార్మిక శాఖ

ఉన్నచోట ఉపాధి లేక పొట్ట కూటి కోసం కడుపు చేత పట్టుకుని వేల కిలోమీటర్లు వచ్చిన వలస కార్మికుల బాధలు,కష్టాలు అటు యాజ మాన్యాలకు గాని ఇటు కార్మిక శాఖ అధికారులకు గాని ఏ మాత్రం పట్టడం లేదు. దీంతో రెక్కాడితే గాని డొక్కాడని కార్మికుల జీవితాలు కన్నీళ్ల పాలవు తున్నాయి. వలస కార్మిక చట్టాన్ని (మైగ్రేషన్ యాక్టు) మామూళ్ల కోసం యాజ మాన్యలకు కార్మిక శాఖ తాకట్టు పెట్టింది. దీంతో హిందూపురం రూరల్ మండలం తూముకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలలో వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న వలస కార్మికుల దుస్థితి దుర్భరంగా ఉంది.

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీ సత్యసాయి జిల్లాలోని హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళాపురం పారిశ్రామికవాడలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా హిందూపురం ప్రాంతంలో సండ్లపల్లి, తూముకుంట, గోళపురం, కొట్నూరు పారిశ్రామిక వాడలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సుమారు 150 కి పైగా వివిధ పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా ఫార్మా, స్టీల్ పరిశ్రమల్లో ఎక్కువ శాతం ఒరిస్సా, కోల్‌కత్తా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది వలస కార్మికులు ఈ పరిశ్రమల్లో పని చేస్తున్నారు. కార్మిక చట్టం ప్రకారం కార్మిక శాఖ అధికారులు వలస కార్మిక చట్టాన్ని అనుసరించి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వివరాలన్నింటినీ సేకరించాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతంలో వలస కార్మిక చట్టం అమలు జరగడం లేదన్నది అక్షర సత్యం. వలస కార్మికులు ఎంతమంది ఏ పరిశ్రమలో పని చేస్తున్నారు, వాళ్ళు ఎక్కడ నివాసముంటున్నారు, వారికి వేతనం ఎంత ఇస్తున్నారన్న వివరాలు సైతం కార్మిక శాఖ వద్ద లేకపోవడం గమనార్హం. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులను సరఫరా చేసే గుత్తేదారులను మధ్య వర్తులుగా పెట్టుకుని కార్మికులను నియమించుకుంటున్నాయి. వారిని నియమించుకునే సమయంలో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు మంచి వేతనం ఇస్తామని నమ్మించి, ఇక్కడికి తీసుకోచ్చిన అనంతరం వారికి కనీస సౌకర్యాలను కల్పించక పోగా కష్ట పడి చేసిన పనికి వేతనం సైతం ఇవ్వకుండా నెలల తరబడి పనులు చేయించుకుని పరిశ్రమల్లో నుంచి కార్మికులను నిర్లక్ష్యంగా గెంటేస్తున్నారు. పనికి కుదిరించిన గుత్తేదారుడు అప్పటికే యాజమాన్యంతో అతనికి రావాల్సిన కమీషన్ తీసుకుని ఉడియించి ఉంటాడు. ఉపాధి కోల్పోయి...నివాసం లేక...చేసిన పనికి వేతనం అందక కార్మికులు రోడ్డున పడుతున్నారు. వలస కార్మిక చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన కార్మిక శాఖ అధికారులు పరిశ్రమ యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు చట్టాన్ని తాకట్టు పెడుతున్నారు. జిల్లాలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ ఉన్న హిందూపురంలో జిల్లా కార్మిక శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాల్సి ఉన్నప్పటికి జిల్లా అధికారి జిల్లా కేంద్రానికే పరిమితం అయ్యారు. జిల్లా కార్మిక శాఖ అధికారి ఎప్పటికప్పుడు పరిశ్రమలపై తనిఖీలు నిర్వహించి, వలస కార్మిక చట్టాన్ని అమలు చేసి, వలస కార్మికుల వివరాలను సేకరించి, వారికి కార్మిక చట్టం ప్రకారం అందాల్సిన సౌకర్యాలు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉంది.అయితే కార్మిక శాఖ అధికారులు ఎవరు రాక పోవడంతో పరిశ్రమల యాజమాన్యలు వలస కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయి. వీరు పడుతున్న భాదలను ఎవరికి చెప్పాలో తెలియక, బయటకు చెబితే యాజమాన్యలు ఉద్యోగంలో నుంచి తీసి వేస్తారన్న భయంతో కనీస సౌకర్యాలు లేక పోయినా అక్కడే జీవనం చేస్తున్నారు.

రోడ్డున పడ్డ కార్మికులు

తూమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలో ఉన్న ఓ స్టీలు పరిశ్రమకుబీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుండి కార్మికులను భువనేశ్వర్ కు చెందిన గుత్తేదారుడు తీసుకువచ్చి పరిశ్రమలో వదిలి వెళ్లాడు. రెండు నెలల నుంచి గుత్తేదారుడు ఇక్కడ లేడు. దీంతో పనులు చేయించుకున్న పరిశ్రమ యాజమాన్యం వీరికి వేతనాలు ఇవ్వలేదు. వేతనాలు ఇవ్వాలని కార్మికులు గట్టిగా అడగడంతో పనిలో నుంచి తీసివేయడంతో పాటు చేసిన పనికి వేతనం సైతం ఇవ్వకుండా వారి నివాసం ఉంటున్న గదులను సైతం ఖాళీ చేయించారు. దీంతోఉపాధి లేక ఉండడానికి నివాసం లేక 38 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. అయితే పరిశ్రమ యాజమాన్యం తాము గుత్తేదారుడికే చెల్లిస్తామని అంటున్నారు. తీసుకోచ్చిన గుత్తేదారుడు అందుబాటులో లేక పోవడంతో డబ్బులు లేక వలస కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కార్మిక అధికారికి వినతిని ఇస్తున్న వలస కార్మికులు (ఫైల్‌ఫొటో)

పస్తులుంటున్నాం

మూడు నెలల పాటు ఓస్వెల్ స్మెల్టర్స్ స్టీలు పరిశ్రమలో పని చేసినప్పటికి వేతనం ఇవ్వలేదు. ఇక్కడి వచ్చే సమయంలో తీసుకొచ్చిన డబ్బులతో నిత్యావసర సరుకులు కొనుగోలు చేశాం. వేతనం రాక పోవడంతో షాపు వారు అప్పు ఇవ్వలేదు. అద్దెకు తీసుకున్న గదులకు అద్దె చెల్లించక పోవడంతో వారు ఖాళీ చేయించారు. దీంతో వసతి లేక చేసిన పనులకు వేతనం రాక పస్తులు ఉంటున్నాం.

మహమ్మద్ ఇక్బాల్,
వలసకార్మికుడు బీహార్

ప్రత్యేక అధికారిని నియమించాలి

తూమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలో ఉన్న పరిశ్రమ నిర్వాహకులు వలస కార్మికుల శ్రమను అడ్డంగా దోచుకుంటున్నారు. పర్య వేక్షించాల్సిన కార్మిక శాఖ అధికారులు ఎవరు ఇక్కడికి రావడం లేదు. జాయింట్ కమిషనర్ స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి, కార్మిక చట్టాలను పాటించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

రవికుమార్,
టిలా అధ్యక్షులు తూమకుంట

వలస కార్మిక చట్టాన్ని అమలు చేయాలి

తూముకుంట, గోళపురం పారిశ్రామిక వాడలో కార్మిక శాఖ వెంటనే వలస కార్మిక చట్టాన్ని అమలు చేసి, కార్మికుల వివరాలను వెంటనే సేకరించాలి. వలస కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో వలస కార్మిక సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

ఇఎస్ వెంకటేష్
సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

'చాగల్లు'పైనా పంప్డ్ స్టోరేజీ

0.800 టిఎంసిల కేటాయింపు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

చాగల్లు రిజర్వాయరుపైనా పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు నుంచి 0.800 టిఎంసిల నీరు ఆ ప్రాజెక్టుకు కేటాయించింది. ఇప్పటికే జిల్లాలో చిత్రావతి ప్రాజెక్టుపైనా ఒక పంప్డు స్టోరేజీ ప్రాజెక్టు పనులు నడుస్తున్నాయి. ఇక చాగల్లుపైనా ఈ ప్రాజెక్టు రావడంతో ఆయకట్టు రైతుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అనంతపురం జిల్లా శింగనమల, పెద్దపప్పూరు మండలాల మధ్య చాగళ్లు రిజర్వాయరు ఉంది. 1.50 టిఎంసిల నిలువ సామర్థ్యమున్న ఈప్రాజెక్టుకు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ నుంచి నీటిని ఇవ్వాల్సి ఉంటుంది. అయితే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నీరు పూర్తి స్థాయిలో రానందు వలన వర్షపు నీరే ఆధారమవుతోంది. ఈ ప్రాజెక్టు కింద 45 వేల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాలన్నది లక్ష్యం. కాగా ఇప్పుడు పంప్డు స్టోరేజీకి 0.800 టిఎంసిలు కేటాయిస్తే దాదాపు సగం నీరు ఆ ప్రాజెక్టే ఉండనున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆయకట్టుకు నీరిస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే ఉత్వర్వుల్లో తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది కలుగకుండా పంప్డు స్టోరేజీకి నీటి కేటాయింపులు జరపాలని పేర్కొన్నారు.

కమలపాడు వద్ద ప్రాజెక్టు

తాడిపత్రి, యాడికి మధ్యన కమలపాడు గ్రామం వద్ద పంప్డు స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు అనుమతులిచ్చి ఉన్నారు. అందుకు 359 హెక్టార్ల స్థలం అవసరమవుతుంది. 950 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. పగటి సమయాల్లో సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగగా, రాత్రి సమయాల్లో హైడ్రో పద్దతుల్లో విద్యుత్ ఉత్పాదన జరుగనుంది. ఈ విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యతను ఎపి జెన్‌కో, నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ జనరేషన్ సంస్థకు ఇచ్చినట్టు సమాచారం. రూ.4676 కోట్ల విలువతో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు రూపకల్పన జరుగుతోంది.

ఆయకట్టు పరిస్థితితేమిటో ?

చాగళ్లు రిజర్వాయరుపైన నిర్మించబోతున్న పంప్డు స్టోరేజీ రిజర్వాయరుకు సగం నీటి కేటాయింపులు జరిపారు. తద్వారా ఆయకట్టుకు నీరు రాబోయే రోజుల్లో ఏ రకంగా ఉండనుందన్నది ప్రశ్నారర్థకంగా ఉంది. ఇప్పటికే ప్రాజెక్టులో నీరున్నా ఆయకట్టుకు నీరివ్వలేని పరిస్థితులున్నాయి. ఇప్పుడు ఇతర అవసరాలకు వాడితే ఇక్కడి కేటాయించిన నీటి పరిస్థితి ఏమిటన్నది చూడాల్సి ఉంది.

ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలి

సిఎం చంద్రబాబుకు ప్రజారోగ్య వేదిక లేఖ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త వైద్య కళాశాలలకు పబ్లిక్ ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్యం (పిపిపి) నమూనాను అమలు చేయాలని ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని ప్రజా ఆరోగ్య వేదిక నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఎ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రసూన, డాక్టర్ వీర భద్రయ్య, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు ఎజి.రాజమోహన్, సిటిజన్ ఫోరం జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటు చేస్తున్నామని చెప్పినప్పుడు పిల్లలకు మెడికల్ సీట్లు పెరుగుతాయనే భావనతో రాష్ట్ర ప్రజలు హర్షించారని తెలిపారు. ఉచిత మెడికల్ సీట్లు వస్తాయన్న ఆశించామన్నారు. ఇప్పటికే 6 వేల సీట్లు ఉన్నప్పుడు 30 శాతం సీట్లకు డబ్బులు కట్టి విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. కొందరు డబ్బులు కట్టలేక మధ్యలోనే చదువు మానేస్తే మరికొందరు ఇతర దేశాల్లో తక్కువ ఖర్చుతో మెడికల్ వైద్య విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 10 వైద్య కళాశాలకు పిపిపి నమూనాగా ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని, ఆ కళాశాలలు వాటిని అవే పోషించుకునేలా పిపిపి విధానం తీసుకొస్తున్నట్లు చెబుతున్నారని తెలిపారు. ఒక్క మెడికల్ కళాశాల నిర్వహించాలంటే వందల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ప్రభుత్వం కాకుండా పిపిపి మోడల్ తరహాలో కళాశాలలు నిర్వహిస్తే ప్రజలపై భారాలు మోపే ప్రమాదం ఉందన్నారు. పిపిపి విధానంలో కాకుండా ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిటిజన్ ఫోరం జిల్లా గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ 17 వైద్య కళాశాలలను ప్రభుత్వ రంగంలో ఏర్పాటుకు ఏర్పాటు చేస్తామని గత వైసిపి ప్రభుత్వం 5 కళాశాలలు నిర్మించి వాటిని అమలులోకి తీసుకొచ్చిందన్నారు. మరికొన్ని కళాశాలలకు భూ సేకరణ చేపట్టగా కొన్నింటికి 70 శాతం, మరి కొన్నింటికి 30 శాతం భవనాలను కూడా పూర్తి చేసిందన్నారు. అలాంటి పరిస్థితిలో ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలలు కొనసాగాలన్న కూటమి పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగంలో ఈ కళాశాలలు నిర్వహించడం సాధ్యం కాదంటూ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. 17 మెడికల్ కళాశాలలు వచ్చి ఉంటే ఆయా ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాలు మెరుగుపడేవన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పిపిపి మోడల్ విధానాన్ని ఉప సంహరించుకోవాలన్నారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వీరభద్రయ్య మాట్లాడుతూ ప్రజలకు పైసా డబ్బులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం అందిస్తారని, అదే ప్రయివేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో డబ్బే ప్రధానంగా సేవలు అందిస్తారని అన్నారు. ప్రభుత్వ వైద్య సేవలతోనే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. మెడికల్ కళాశాలలు కూడా పూర్తి స్థాయిలో ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలన్నారు. రాష్ట్ర నాయకులు ఎజి.రాజమోహన్ మాట్లాడుతూ ఆరోగ్యం ప్రజల హక్కు అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అదే నినాదంతో తాము విజ్ఞాపనలు, నిరసనలు చేస్తుంటే వైద్య కళాశాలలు పిపిపి విధానంలోకి తెచ్చి ప్రయివేటీకరణను ప్రోత్సహించడం ప్రభుత్వానికి సరికాదన్నారు. వేదిక జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిపిపి విధానం వీడాలనే డిమాండ్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య వేదిక జిల్లా కోశాధికారి సురేంద్ర, జెవివి నాయకులు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

సిఎంకు పంపతున్న లేఖను చూపుతున్న నాయకులు

హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచాలి

కాలువ వెడల్పు పనులు తక్షణమే ప్రారంభించాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులకు పెంచాలని, కాలువ వెడల్పు పనులు తక్షణమే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గణేనాయక్ భవన్‌లో సిపిఎం జిల్లా కమిటి కార్యదర్శివర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ఆపాలన్నారు. 404, 405 జీవోలను రద్దు చేయాలన్నారు. కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమలోని పంట వ్యవసాయం కనీసంగా జీవించాలంటే సాగులోని 30 శాతం భూమికి కనీస సాగునీటి వనరులు కల్పించాలని అనేక కమిటీలు ప్రభుత్వాలకు నివేదించాయని గుర్తు చేశారు. హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80,000, అనంతపురం జిల్లాలో రెండు దశల కింద 3,45,000, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి వుందన్నారు. అయితే ప్రస్తుత కాలువ సామర్థ్యం అందుకు అనుగుణంగా లేదన్నారు. గత ప్రభుత్వం హంద్రీనీవా కాలువ వెడల్పుకు, పంట కాలువల నిర్మాణానికి నిధుల ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహాన్ని మొన్నటి ఎన్నికల్లో వ్యక్తం చేసి కూటమి ప్రభుత్వాన్నిగెలిపించారని తెలిపారు. రానున్న బడ్జెట్‌లో హంద్రీనీవా కాలువ వెడల్పును పది వేల క్యూసెక్కులకు పెంచేందుకు, ఆయకట్టు భూములకు సాగునీరు ఇచ్చేందుకు అవసరమైన పంటకాలువల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా దాదాపు 6 లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాలంటే కాలువ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.నాగేంద్ర కుమార్, వి.సావిత్రి, వి.రామిరెడ్డి, ఎం.కృష్ణమూర్తి, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

ఆర్‌డిఒ వసంతబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆర్‌డిఒ జి.వసంతబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజినల్ అధికారి వారి కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచారం నిరోధక చట్టం డివిజనల్ స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి నిజమైన బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో భూములకు సంబంధించిన వివరాల జాబితాను తయారు చేయాలన్నారు. డివిజనల్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లకు వచ్చినప్పుడు ప్రొఫెషనల్‌గా ప్రవర్తించాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ రవిబాబు, డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్ రామాంజనేయులు, డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ ఎస్‌డబ్ల్యూఓలు దామోదర్‌రెడ్డి, రామ్మోహన్, విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు ఉపేంద్ర, హరీష్, కళ్యాణదుర్గం ఎంపిపి మారుతమ్మ, గుమ్మగట్ట ఎంపిపి భవాని, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌డిఒ వసంతబాబు, డీఎస్పీ రవిబాబు, తదితరులు

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు

బకాయి వేతనాలు చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు

ధర్నాలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పని చేస్తున్న కార్మికులకు బకాయి పడ్డ 10 నెలల వేతనాలు, 35 నెలల పిఎఫ్ తక్షణమే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ కార్మికులకు నెలవారి వేతనం ఇవ్వడంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు. వేతనాల కోసం మూడు నెలలకు ఒక సారి రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితిని పాలకులు కల్పిస్తున్నారని విమర్శించారు. సమ్మె సందర్భంగా హామీలు ఇవ్వడం, కొంత మేరకు వేతనాలు చెల్లించడం తిరిగి బకాయిలు పెట్టడం సర్వసాధారణమైందన్నారు. శాశ్వత ప్రాతిపదికన అందించే సేవలకు బడ్జెట్‌లో నిఖర నిధులు కేటాయించి తాగునీటి పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయిస్తూ ఇలా కార్మికులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. లీటర్ బేస్ వేతనాలు చెల్లించే విధానం కార్మికులను నష్టం కలిగిస్తోందని, ఈ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో తాగునీటి సరఫరా పథకాలకు నిధులు పెంపుదల చేసి ఖర్చు చేయాలన్నారు. 600 మంది కార్మికులకు స్కిల్ వేతనాలు రూ.26 వేలు చెల్లించాలన్నారు. మోటార్లు మరమ్మతులు గురి కాకుండా నాణ్యమైనవి అమర్చాలని, 24 గంటలు విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. కార్మికుల వేతనాల్లో కోత విధించిన రూ.2500 కార్మికులకు తిరిగి చెల్లించాలన్నారు. కార్మికులకు బకాయి వేతనాలు, పిఎఫ్ తక్షణమే చెల్లించాలని కోరారు. లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్ఒ మలోలాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ నాయకులు రాము, హొన్నూరుస్వామి, ప్రభాకర్, సోము, చిక్కన్న, హనుమంతరాయ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

IN THE COURT OF THE VI th ADDL.DISTRICT JUDGE: GOOTY.
E.A. No:62/2024 in E.P. No:38/2020 in O.S. No:13/2018

Between:
Midde Adinarayana and another ...Petitioners/D.Hrs
And
K.Girijamma and others ...Respondants/J.Drs

Notice to J.Dr No:5&6.

J.Dr No:5: K.Mohan Rao S/o Late Venkoba Rao,
J.Dr No:6: K.Narasinga Rao S/o Late Venkoba Rao, both are R/of D.No:18-768, Neeruganti Street, old Town, Ananthapuramu.

పై నెంబరు E.A.లో J.Drs అయిన మీ హాజరు నిమిత్తము 20-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.P.Sreenivasulu, Advocate,
Ananthapuram. Cell:9440753607

IN THE COURT OF THE ADDL.SENIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
H.M.O.P. No:413/2023

Between:
K.Soundharya ...Petitioner
And
K.Anjaneyulu ...Respondant

Notice to Respondant

To,
K.Anjaneyulu S/o Shankarappa Achari, Thapo Nagar, Extension, Narayanapuram, Ananthapuramu.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 26-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
V.J.Ravikumar, N.M.Chowdeswaraiah,
Advocates, Ananthapuram.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:1849/2023

Between:
IDBI (Rep by its authorized officer, Branch Head & Authorized officer, IDBI Bank, APSRTC Road, Ananthapuramu. ...Plaintiff
And
M/s Sreenivasa Hardware Glass & Plywoods, Prop:Pavugada Subbarayappa Sreenivasulu. ...Defendant

Notice to Defendant

To,
M/s Sreenivasa Hardware Glass & Plywoods, Pro: Pavugada Subbarayappa Sreenivasulu S/o Pavugada Subbarayappa, D.No:14-306, Room No:01 and 02, Raghuram Complex, Railway Feeder Road, Ananthapuramu

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 06-05-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
Chilamakuri Sreenivasulu, Advocate,
Ananthapuram. Cell:9490122008.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE: CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU
O.S. No:577/2022

Between:
Canara Bank.(Rep by its authorized officer, Manager & Authorized officer, Canara Bank, New Town Branch, Ananthapuramu). ...Plaintiff
And
Vadla Siva Jyothi ...Defendant

Notice to Defendant

To,
Vadla Siva Jyothi, Age 36 years, W/o V.Lakshmi Narayana Chari, D.No 1-2-314, R.K.Nagar, Ananthapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 02-04-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
Chilamakuri Sreenivasulu, Advocate,
Ananthapuram. Cell:9490122008.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE, ANANTHAPURAMU.
I.A. No:1661/2024 in A.S. No:11/2022

Between:
Jetty Rajasekhar ...Petitioner/Appellant
And
Mekala Jayaramudu and others
...Respondants/Respondants/Proposed Party

Notice to Respondant No:5,6,7 & 8

R5: S.J.Lakshmi Devi wife of J.Sathya Narayana, residing at D.No.3- 19A, Gadekal Village, Vidapanakal Mandal, Anantapuramu District.
R6:K.Girija wife of Bhimalingappa, residing at D.No.4057, Chippagiri Village, Beldona Mandal, Kurnool District.
R7:P.Saraswathi, wife of Chinna Anjinaiah, residing at D.No.1- 35, Siddapuram, Amruthapuram, Kurnool District.
R8:J.Chandra Sekhar, son of J.Satya Narayana, aged 57 years, Hindu, R/at D.No.3/26A, O.C.Colony, Gadekal, Anantapuramu District.

పై నెంబరు కేసులో అప్పీలులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 21-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
N.R.K.Mohan, Advocate,
Ananthapuram.Cell:9440787100.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, ANANTAPURAM
E.P. No:410/2024 in A.C. No:1/2023

Between:
M/s Shriram Finance Limited, Formerly known as M/s Transpotr Finance Compeny limited, rep. by its Special Power of Attorney Y.Rami Reddy ... Decree Holder
And
1.M/s HARSHA AGENCIES, rep, by its Managing Partner K.Narayana Reddy
2. KANALA NARAYANA REDDY
3. KANALA VIJAYA LAKSHMI ...Judgment Debtors

వేలం ప్రకటన

అర్జీదారుడు ఇ.పి.మొత్తమును రాబట్టుటకు 3వ జె.డి.ఆర్.కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు. వేలములో పాల్గొనదలచి వారు 26/03/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

House situated within RD and SRD of Anantapur within the Papampeta village polam within municipal corporation limits of Anantapur at Satyadeva Nagar, back side to Sri Lakshmi Sathya Narayana Swamy temple, with the following description **S.No.** 102 **Plot No.9 Extent**: 242 sq. yards **Boundaries East**: Road, **West**: Road, **North**: Plot of Ramesh Babu, **South**: Plot No. 10 of Basheer Sab
D.Hr. Value Rs 10,00,000/-
Amina Value Rs 80.00.000-

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
M.Murali Mohan, Advocate,
Ananthapuram.Cell:9440781337.

ఘనంగా సరస్వతి పూజ

శింగనమల : మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్ద ఉన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో మంగళవారం ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE ::GOOTY
I.A.No. 349/2021 in O.S. No. 128/2021

Between:
V. Ramachandra ...అర్జీదారుడు
V/S
1] C. Narayanamma & another ...ప్రతివాదులు

To,
C. Narayanamma [R1]
W/o Late. Chakala Polanna
C. Venkata Ramana [R2]
S/o Late. Chakala Polanna,
D.No.15-459, Gooty R.S. [Post] Gooty Mandalam, Ananthapuram District.

అర్జీదారుడు క్రింది షెడ్యూలు ఆస్తిని దావా తీర్మానమునకు మునుప జప్తు చేయుటకై పై తెలిపిన దాకలు చేసి యున్నందున మీరు 21/03/2025వ తేదిన ఉదయం 10:30 గంటలకు స్వతహాగా ఈ కోర్టులో హాజరై దావా క్లయిమ్ కు సరియగు సెక్యూరిటీ హాజరు పరచి సదరు ఆస్తి జప్తు పై మీ యొక్క ప్రత్యుత్తరం చెప్పగలందులకు ఇందు వలన నీకు ఆజ్ఞాపించడమైనది. పైన చెప్పబడిన దినమందు నీవు హాజరు కాకుండా తప్పిన యెడల నీ పరోక్షమందు అర్జీదారుని అర్జీ విమర్శ చేసి తీర్మానించడమగునని నీవు తెలుసుకోవలసినది.

SCHEDULE

Property situated in R.D of Ananthapuram and S.R.D of Guntakal and in Guntakal village fields of Guntakal mandalam bearing plot nos. 34 and 35 in Ward No.23 and near D.No.516 on eastern side of S.K.P. Government College.

Babu	Sy.No.	Estent
Govt. Dry,	608,	2.98 cents out of A.18.87 cents [plot no.34]
"	608,	2.98 cents out of A.18.87 cents [plot no.35]

Bounded by:
East : Plot Nos. 32 & 33 **West** : Rastha
North: Plot No.36 **South**: Rastha
వాయిదా తేది:21/03/2025

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎమ్.శ్రీనివాసులు,
వాదితరుపు వకీలు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE ::GOOTY
Original Suit No. 128/2021

Between:
V. Ramachandra ...వాది
V/S
1] C. Narayanamma & another ...ప్రతివాదులు

To,
C. Narayanamma [D1]
W/o Late. Chakala Polanna
C. Venkata Ramana [D2]
S/o Late. Chakala Polanna,
D.No.15-459, Gooty R.S. [Post] Gooty Mandalam, Ananthapuram District.

వాది అనేవారు ప్రామిసరీ నోటు బాకీ రాబట్టు నిమిత్తం మీ మీద వ్యాజ్యము తెచ్చినందువల్ల సదరు దావాకు ప్రత్యుత్తరం చెప్పగలందులకు 21/03/2025వ తేదిన ఉదయం 10:30 గంటలకు స్వతహాగా ఈ కోర్టులో హాజరయ్యేటట్లు ఇందవలన నీకు ఆజ్ఞాపించడమైనది. నీ ప్రతివాదనలకు ఆధారముగా నీవు సమ్మతమునకు ఉద్దేశించియింటే దస్తావేజాలన్నిటిని ఆ రోజున హాజరు పరచుటకు నీవు ఉత్తర్వు చేయడమైనది. పైన చెప్పబడిన దినమందు నీవు హాజరు కాకుండా తప్పిన యెడల నీ పరోక్షమందు ఆ వ్యాజ్యమును మిమర్శ చేసి తీర్మానించడమగునని నీవు తెలుసుకోవలసినది.
వాయిదా తేది:21/03/2025

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎమ్.శ్రీనివాసులు,
వాదితరుపు వకీలు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE ::GOOTY
O.S. No. 331 /2021

Between:
1. Binde Santosh Kumar
2. Binde Sandeep Kumar ...Plaintiffs
AND
G.Shabazh Khan & others ...Defendants

NOTICE TO THE DEFENDANT No:1

To,
G.Shabazh Khan (D-1) S/o G. Jilan Khan, Business, R/o D.No. 200, Street No.726 Neha Nagar, Ananthapuramu Road, Gooty - 515401. Anantapuramu District.

Take notice that the above suit O.S. No. 331/2021 stands posted to 21-03-2025 for your appearance, Hence your requested to attend either in person or through your Advocate on the above said date i.e. 21-03-2025 at 10-30 A.M. before the Junior Civil judge Court, Gooty, failing which matter will be decided set exparte.

D.NOOR MAHAMMAD,
D. SYAM SUNDER,
ADVOCATES FOR THE PLAINTIFFS,
Cell No. 89194 37386.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE ::GOOTY
I.A. No. 709/2023 in O.S. No. 331 /2021

Between:
1. Binde Santosh Kumar
2. Binde Sandeep Kumar ...Petitioners - Plaintiffs
AND
G.Shabazh Khan & others ...Defendants - Respondents

NOTICE TO THE DEFENDANT-RESPONDENT No.1

To,
G.Shabazh Khan (R-1) S/o G. Jilan Khan, Business, R/o D.No. 200, Street No.726 Neha Nagar, Ananthapuramu Road, Gooty - 515401. Anantapuramu District.

Take notice that the above matter in I.A. 709/2023 in O.S. 331/2021 stands posted to 21-03-2025 for your appearance, Hence your requested to attend either in person or through your Advocate on the above said date i.e. 21-03-2025 at 10-30 A.M. before the Junior Civil Judge Court, Gooty, failing which matter will be decided set exparte.

D.NOOR MAHAMMAD,
D. SYAM SUNDER,
ADVOCATES FOR THE PETITIONERS - PLAINTIFFS, Cell No. 89194 37386.

COURT OF THE MOTOR ACCIDENT CLAIM TRIBUNAL PRINCIPAL DISTRICT JUDGE: ANANTHAPURAMU
M.V.O.P No:204/2024

Between:
K.Peddakka & 2 others ...Petitioners
And
C.R.Anjinappa & 2others ...Respondents

NOTICE TO THE RESPONDENT No:2

To,
SAIDULLA PATNAM SAIDULLA, s/o P.Kullai Saheb, aged 50 years, owner of the vehicle bearing NO. AP-03-TE-8034. Residing at Kadirinathuni Kota village & Post, Mulakalacheruvu Mandal, Annamayya District.

ఇందుమూలముగా 2వ ప్రతివాది అయిన మీకు తెలియజేయడమం ఏమనగా వాది దాఖలు చేసిన కేసు నందు మీ హాజరు గాను కేసును 21/03/2025వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజున ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కానిచో పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
M.Murali Mohan, Advocate,
Ananthapuram.Cell:9440781337.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు -కొనసాగిన 'సత్యసాయి' కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

శ్రీసత్యసాయి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, బకాయి పిఎఫ్ ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ శ్రీసత్యసాయి తాగునీటి కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేక సార్లు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీల ప్రకారం ఎల్‌టి కంపెనీ యాజమాన్యం ఇవ్వాల్సిన గ్రాట్యూటీ మొత్తం అంతా క్లియర్ చేస్తామని చెప్పినా అమలు కాలేదన్నారు. 10ఏళ్లు పూర్తయిన కార్మికులకు సెమిస్కిల్డ్ 10 శాతం వేతనం పెంచుతామని గతంలో హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. డ్యూటీ నిమిత్తం బయటకు వెళ్లాలంటే గుర్తింపు కార్డులు చాలా అవసరమన్నారు. రిలే దీక్షలు, నిరవధిక ఆందోళనలుతో ప్రజలతో మమేకమై మన పోరాటం కొనసాగిస్తామన్నారు. లీటర్ బేస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. శ్రీ సత్యసాయి వాటర్ సరఫరా పథకానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను వెంటనే ప్రవేశ పెట్టాలన్నారు. స్వయానా కలెక్టర్ సమక్షంలో జాయింట్ మీటింగ్ కాంట్రాక్టర్‌ల సమక్షంలో నిర్ణయించినట్లు బకాయి బోనస్ ఇవ్వాలన్నారు. తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకుని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎం.వన్నూరప్ప, చిన్న బాబయ్య, సాయి, ప్రసాద్, సోము, ఈశ్వరయ్య, శివ ప్రసాద్, రవి, నాగరాజు, ఎర్రిస్వామి, హనుమంతురాయుడు, తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

హంద్రీనీవా 36 సి ప్యాకేజీ పనులు చేపట్టాలి : విప్ కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

హంద్రీనీవాలో అంతర్భాగమైన 36సి (రాయదుర్గం మండల పరిధిలోని ఆవులదట్ల ఉపకాలువ) ప్యాకేజీ పనులు చేపట్టాలని విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ హంద్రీనీవా పనుల కోసం 2021 జూన్ 7న ప్రభుత్వం జారీ చేసిన 29వ నెంబర్ ఉత్తర్వుల మేరకు రూ.6,124 కోట్లకు పాలనా ఆమోదం ఇచ్చిందన్నారు. ఆ నిధులు అందుబాటులో ఉన్నందున తిరిగి పాలన, ఆర్థిక ఆమోదంతో పని లేకుండా 36 సి ప్యాకేజీనీ అందులోనే కలుపుకుని పనులు వేగంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రికి విన్నవించారు. ఆవులదట్ల ఉపకాలువ పరిధిలో 10వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు పర్యటనలో ఇచ్చిన స్పష్టమైన హామీ మేరకు అధికారులు 36 సి ప్యాకేజీ పనులకు రూ. 267కోట్లతో తాజా ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. సిఎం, మంత్రి ప్రత్యేక చొరవతో హంద్రీనీవా పనులు పున:ప్రారంభించడం ముఖ్యంగా అనంతపురం జిల్లాకు ప్రాణం పోసినట్లవుతోందన్నారు. నీటి పారుదల శాఖ మంత్రే స్వయంగా జిల్లాలో పర్యటించి జీడిపల్లి, హంద్రీనీవా కాలువలను ప్రత్యక్షంగా పరిశీలించారన్నారు. రాయలసీమ ప్రాంత కరువు పరిస్థితులు, రైతు సమస్యలను ఆయన స్వయాన ఆకళింపు చేసుకున్నారన్నారు. హంద్రీనీవాలో అంతర్భాగమైన 36 సి ప్యాకేజీ నియోజకవర్గం పరిధిలోనే ఉందని వివరించారు. గతంలో పాలనామోదం పొందిన రూ.6,124 కోట్ల నిధులు అందుబాటులో ఉండటంతో 36సి ప్యాకేజీ పనులు అందులోనే కలిపి చేపట్టడం వల్ల తిరిగి పాలన, ఆర్థిక అనుమతులు అవసరం లేదన్నారు.

అరటిలో ఆకుమచ్చ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండలంలోని పసలూరు కొట్టాలపల్లి గ్రామంలో ఉద్యానశాఖ అధికారిణి ఉమాదేవి ఆధ్వర్యంలో పండ్ల తోటల్లో యాజమాన్య పద్ధతులు, ఎస్సీ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెసి దివాకర్‌రెడ్డి హార్టికల్చర్ ఇంజినీరింగ్ కళావాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ అరటిలో శిగటోక ఆకుమచ్చ తెగులు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆకులపై మొదట సమాంతర చిన్న చిన్న పసుపు రంగు మచ్చలు ఏర్పడి క్రమేపీ పెరిగి బూడిద రంగులోకి మారుతాయన్నారు. గమణించిన వెంటనే తోటలో కలుపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటిపారుదల వ్యవస్థను మెరుగు పరుచుకుని తోటల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. తర్వాత మొదట ప్రోపికోనజోల్, రెండోసారి కార్బండజిమ్ మాంకో జెబ్ మిశ్రమ మందు 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. మూడు, నాలుగోసారి కూడా మందులు పిచికారి చేసుకోవాలన్నారు. ఆయా తెగుల మందులను గెలలు కోయడానికి 45 రోజుల ముందుగా మాత్రమే పిచికారి చేయాలన్నారు. లేదంటే కాయలలో మందుల విశేషాలు మిగిలిపోయే ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఉమాదేవి, సర్పంచు శ్రీనివాసులునాయుడు, పసలూరు, గార్లదిన్నె, కొట్టాలపల్లి గ్రామ రైతులు, పసలూరు రైతు సేవాకేంద్రం అధికారి ప్రవీణ, విహెచ్ఎ హరినాథ్‌రెడ్డి, ఎంపిఇఒ మునేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

పోస్టర్లు విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 15వ తేదీ నుంచి విజయవాడలో నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ తెలిపారు. ఈమేరకు మంగళవారం గణేనాయక్ భవన్‌లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల విద్యా రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తి కావస్తున్న ఉన్నత విద్య వ్యవస్థలో సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తరిమెల గిరి, పట్టణ అధ్యక్షుడు భీమేష్, ఉపాధ్యక్షులు సాయి, విజయ్, నాగభూషణ, రాకేష్, మనోజ్ పాల్గొన్నారు.

డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

విధుల నుంచి మినహాయించండి

అనంతపురం కలెక్టరేట్ : దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయులను పదో తరగతి పరీక్షల విధుల నుండి మినహాయించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిఇఒ ఎం.ప్రసాద్‌బాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ప్రమీల, సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్, చంద్రమోహన్, నాయకులు ఆదిశేషప్ప, శ్రీనివాసులు, దస్తగిరి, ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.

In The Court of The Prl. District Judge, Ananthapuramu.
E.P.No:758/2024 in A.A.No:156/2021

Between:
M/S Shriram Finance Ltd.Ananthapur Branch-1 Rep by its Authorized Signatory
B.Chandra Sekhar ...D.Hr
And
Dasari Rajeswari and another ...J.Drs

Notice to J.Dr No:2

J.Dr No:2:
S.Mahammed Rafi S/o S.Shaiksha Vali, R/of D.No:15/141, Housing Board Colony, Ananthapuramu.

పై నెంబరు ఇ.పి.లో 2వ జె.డి.ఆర్ అయిన మీ హాజరు నిమిత్తము 13-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
జె.ఎల్.నరసింహులు,
అడ్వకేట్,అనంతపురం.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: TADIPATRI
I.A.No. 712/2022 in O.S. No. 277/2017

Between:
N.Lakshmi Devi ...Petitioner/Plaintiff
V/S
D.Ankalamma @ Pedda Ankalamma died by L.Rs
B.Ankamma @ Chinna Ankamma and 9 others ...Respondents/Defendants

Notice to Respondent No:R7, R8 & R9

R7:శ్రీ రామాంజనమ్మ W/o సుబ్బరాయుడు, రైల్వే కొండాపురం, కడప జిల్లా.
R8:Adilakshmi D/o Late D.Ankalamma @ Pedda Ankalamma
R9:Lakshamma W/o Chinna
Both are Residing at Guntakal Kohala (Village), Guntakal (Mandal), Ananthapur (Dist).

పై దావాలో ఒకటవ ప్రతివాది యొక్క వారసులుగా చేర్చుటకు Petition వేసి ఉంటున్నారు. సదరు Petition లో మీ హాజరు నిమిత్తము 24-03-2025వ తేది ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న తెలుపుకోగలరు. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
B.Sada Siva Reddy,
K.V.Ramana Reddy,
వాదితరుపు వకీళ్లు, తాడిపత్రి.
సెల్: 9441587088

పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మాట్లాడుతున్న ఆర్‌డిఒ శ్రీనివాసులు

గ్రామాల్లో చేపట్టిన రీసర్వే పనులు, భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్‌డిఒ శ్రీనివాసులు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏవైనా పెండింగ్ సమస్యలు ఉంటే రైతులు కార్యాలయం చుట్టూ తిప్పకుండా పరిష్కరించాలని కోరారు. అనంతరం పౌర సరఫరాల పనితీరు ఎలా ఉందని విచారించారు. తర్వాత సమీపంలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకున్న రైతు పొలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉషారాణి, ఉప తహశీల్దార్ వెంకటేశ్వరమ్మ, రీసర్వే ఉప తహశీల్దార్ జయమ్మ, సర్వేయర్ ప్రసాద్, రెవెన్యూ కార్యదర్శులు, గ్రామాల సరేయర్లు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

లేఅవుట్‌లో కూల్చిన అక్రమ నిర్మాణాలు

రాయదుర్గం రూరల్ : పురపాలక సంఘం పరిధిలోని మల్లాపురం లేఅవుట్‌లో మంగళవారం పట్టాలు లేకుండా నిర్మించిన 9 బేస్‌మట్టాలను కూల్చివేసినట్లు వీఆర్వో చిత్తయ్య తెలిపారు. తహశీల్దార్ నాగరాజు ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మించిన వాటిని జెసిబి తో తొలగించామన్నారు. ఇదిలా ఉండగా వార్డు ఇన్‌ఛార్జిలు చెప్పడంతోనే తాము బేస్ మట్టాలు వేసుకున్నామని, అధికారులు ఉన్నఫళంగా తొలగిస్తే ఎలాగంటూ మహిళలు వాపోయారు. రోజువారి పనులు చేసుకుని బేస్‌మట్టాలు వేసుకున్నామని, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

బిల్ కలెక్టర్ మృతికి నివాళి

నివాళులర్పిస్తున్న మేయర్

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థ బిల్ కలెక్టర్ శ్రీనివాసులు మృతికి మేయర్ మహమ్మద్ వసీం సంతాపం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో కార్పొరేటర్ చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

'ఉపాధి' కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఉరవకొండ

కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు వజ్రకరూరు మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో పని చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని, ఎక్కువ పని దినాలు కల్పించాలని, బకాయి బిల్లులు చెల్లించాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఆటో ఛార్జీలు ఇవ్వాలని, పనిముట్లు ఇవ్వాలని, కరువు మండలాలకు అదనపు పని దినాలు కల్పించాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయాలని, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 12న విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాకు ఉపాధి కూలీలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వజ్రకరూరు మండల కన్వీనర్ విరూపాక్షి, నాయకులు ఓబుళపతి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రానీయొద్దు : జెసిపిఆర్

యాడికి : వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం యాడికి మండల ప్రభుత్వ అధికారులతో సమావేశమై మండల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూసే బాధ్యత మీపై ఉందన్నారు. తాగునీరు, డ్రెయినేజీ సమస్య, వీధి బల్బులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. వారంరోజుల తర్వాత మరోసారి సమావేశం అవుతానని ఆలోపు స్థానిక అవసరాలను గుర్తించి ప్రణాళికలు తయారు చేసి ఇవ్వాలన్నారు. నిధుల కొరత లేదని ఏ పని చేయాలో సూచిస్తే మండల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, సర్పంచు అనురాధ, తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, ఎంపిడిఒ వీర్రాజు, ఇఒఆర్‌డి శశికళ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇఇ దేవకుమార్, ఎపిఎం చంద్రశేఖర్, ట్రాన్స్‌కో జెఇఇ రాజారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా పప్పుశనగ కొనుగోళ్లు

అనంతపురం : జిల్లాలో ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా రైతులు పండించిన పప్పుశనగ పంటను క్వింటా రూ.5,650తో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మార్క్‌ఫెడ్ మేనేజర్ పెన్నేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే పప్పుశనగ కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. రైతులు మీ పరిధిలోని సేవాకేంద్రంలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ-క్రాప్ నమోదు నమోదు చేసుకున్న రైతుల నుంచి మాత్రమే కొనుగోలు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలకు టైలరింగ్ శిక్షణ

పామిడి : బిసి, ఇబీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు కులాల మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణతోపాటు కుట్టు మిషన్ ఇవ్వనున్నట్లు ఎంపిడిఒ తేజోష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 50ఏళ్లలోపు ఉన్న మహిళలు ఈనెల 22వ తేదీ వరకూ సంబంధిత సచివాలయం, ఎంపిడిఒ కార్యాలయాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆరో తరగతికి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

పుట్లూరు : మండల కేంద్రంలోని మోడల్ (ఆదర్శ) పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అర్హులైన విద్యార్థులు 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సెల్..90309 58771 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

గుత్తి : మండలంలోని ఊబిచెర్ల గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మంగళవారం గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహించి ఉదయం 10 గంటలు అవుతున్నా విధులకు హాజరుకాకపోగా ప్రభుత్వం చేపట్టిన సర్వేల్లో వెనుక బడ్డారు. దీంతో ఎంపిడిఒ వారిపై చర్యలకు ఉపక్రమించారు. రికార్డులు,ఉద్యోగుల హాజరు పట్టిక తనిఖీ చేసి ఇద్దరు మినహా మిగిలిన ఉద్యోగులు గైర్హాజరైనట్లు ఎంపిడిఒ గుర్తించారు. వారికి ఫోన్ ద్వారా సంప్రదించాలని ప్రయత్నించగా వారి నుంచి స్పందన రాక పోవడంతో సంజాయిషీ ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఎంపిటిఒ తెలిపారు. రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ ప్రతి ఉద్యోగి తప్పకుండా విధుల్లో ఉండాలని సర్క్యులర్ జారీ చేశారు. ఆకస్మిక తనిఖీలకు వచ్చినప్పుడు అందుబాటులో లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యల్లనూరు : మండలంలోని తిమ్మంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 33/11 కెవి లైన్స్ మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రవీంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున తిమ్మంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని కొదవండ్లపల్లి, బుక్కాపురం, అరవేడు, చింతకాయమంద, గొడ్డుమర్రి, లక్షంపల్లి గ్రామాల ప్రజలు గమణించి సహకరించాలని కోరారు.

నేరాలు ఘోరాలు

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎఎస్పీ

ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి రూ.10.05లక్షల నగదు, పల్సర్ బైకును స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి తెలిపారు. మంగళవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన విషయాలను వెల్లడించారు. కనేకల్లు మండలం సొల్లాపురం గ్రామంలో వారం రోజుల కిందట జరిగిన ఇంట్లో చోరీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడిలో అన్నమయ్య జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరానికి చెందిన గురునాథం రాజు, తమిళనాడుకు చెందిన దండపాణి కార్తిక్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో నిందితుడు ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరానికి చెందిన నాగలూరు జానయ్య పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.10.05 లక్షల నగదు, దొంగతనానికి ఉపయోగించిన ఇనుప రాడ్, స్క్రూ డ్రైవర్, ఒక పల్సర్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై ఆంధ్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పలు కేసులు ఉన్నట్లు తెలిపారు. నిందితుల అరెస్టులో కళ్యాణదుర్గం డీఎస్పీ పి.రవిబాబు పర్యవేక్షణలో ప్రతిభ కనబరిచిన రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ, కనేకల్ ఎస్ఐ నాగమధు, డి.హీరేహాల్ ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, సిబ్బంది సూర్యనారాయణ, అక్కులన్న, మోహన్‌కృష్ణ, మంజునాథ, కృష్ణారెడ్డి, రంగారెడ్డిని అభినందించారు.

నార్పలలో వెండి చోరీ

నార్పల : మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో బంగారు షాప్ శేషప్ప ఇంట్లో పట్టపగలు చోరీ జరిగింది.తమ ఇంట్లోని 5 కేజీల వెండి 3 తులాల బంగారును చోరీ చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో ఎస్ఐ సాగర్ చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా సమీప గృహాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించడంతోపాటు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రల సేకరణ చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహానికి ఆర్థికసాయం

శింగనమల : మండల పరిధిలో చిన్నజలాలపురం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న మట్టిపోగుల చిన్న ఎర్రన్న, లక్ష్మక్క కుమారుడు నాగార్జున వివాహానికి నాగులగుడ్డం వెంకట రమణ మంగళవారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థికసాయం చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

రాయదుర్గం రూరల్ : బొమ్మనహాళ్ మండలంలోని బండూరు-ఉద్దేహాళ్ మార్గంలో అధ్వానంగా ఉన్న రోడ్డును బాగు చేయడంతోపాటు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు శివ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండూరు గ్రామానికి చెందిన సుమారు 45 మంది విద్యార్థులు విద్యాభ్యాసం కోసం ఉద్దేహాళ్‌కు వెళ్తున్నారన్నారు. వారందరూ బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున వెంటనే ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి రోడ్డు వేయడంతోపాటు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, విష్ణు, ఇర్ఫాన్, సాయి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

పామిడి : జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు, అహుడా ఛైర్మన్ టిసి వరుణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముందుగా కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శివకార్తీక్‌రెడ్డి, హెడ్ నర్సు శివకుమారి, ఆసుపత్రి ఛైర్మన్ రాజగోపాల్, జనసేన నాయకులు వడ్డే రాము, వేణు, షేక్షావలి, భాషావలి, నక్కల రామాంజనేయులు, శరత్‌బాబు, లాలుస్వామి, సీనప్ప, మధు, సంపత్తు, సాయి, లాయర్ సతీష్, కత్రిమల సుబ్బు, సిద్ధ, జి.కొట్టాల రామాంజనేయులు, శివరాం, నక్కల నవీన్, రాజు, ధనుంజయ, సందీప్‌కుమార్, టిడిపి నాయకులు అప్పన్నగారి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుపై నోటీసులు జారీ

రాయదుర్గం రూరల్ : ఇటీవల రాయదుర్గంలో నిర్వహించిన ప్రజావేదికలో కలెక్టర్ వినోద్‌కుమార్‌కు తాను చేసిన ఫిర్యాదుపై నోటీసులు జారీ అయ్యాయని ఎన్‌జిఒ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. పెన్నహర్ల సంఘం పేరుతో కొందరు రిటైర్డ్ ఉన్నతాధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 235-సిలో గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో దౌర్జన్యంగా భవనం నిర్మించారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలను ఏడు రోజుల్లో మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ దివాకర్‌రెడ్డి భవన నిర్మాణ వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు లక్ష్మీనారాయణ వివరించారు.

ఐఆర్‌డికి సన్మానం

నార్పల : మండల పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి శైలజారాణిని మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచు సుప్రియ కార్యదర్శి శ్యామల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన మహిళా సాధికారత సెమినార్‌కు రాష్ట్రం నుండి ఇఒఆర్‌డి శైలజారాణి పాల్గొనడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు శ్రీరాములు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తూముచెర్ల బ్రిడ్జిని నిర్మించాలని మంత్రికి వినతి

అనంతపురం రూరల్ : హంద్రీనీవా కాలువకు లైనింగ్ కారణంగా నష్టపోతున్న ఆత్మకూరు మండలం సిద్ధరాంపురం గ్రామస్థులతో కలిసి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా హంద్రీనీవా కాలువకు లైనింగ్‌తో తమ ప్రాంత ప్రజలు నష్టపోతామని, రంగంపేట నుంచి తూముచెర్ల మధ్య బ్రిడ్జి నిర్మించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

వైభవంగా లంకాదహనం

అశ్వవాహనంపై చంద్రమౌళీశ్వరుడు

మిరుమిట్లుగొలుపుతున్న బాణాసంచా

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ గవిమఠం చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి అశ్వవాహనంపై చంద్రమౌళీశ్వరుడు విహరించారు. అనంతరం లంకాదహనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవం అనంతరం జరిగే లంకాదహనం (బాణాసంచా వేడుక) కన్నుల మిరుమిట్లు గొలిపేకాంతులతో భక్తులను అలరించాయి. ముందుగా చంద్రమౌళీశ్వర స్వామికి విశేష పుష్పలంకారాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అశ్వవాహనంపై ఉత్సవ విగ్రహాన్ని ఉంచి భాజాభజంత్రీల నడుమ ఎదురు బసవన్న గుడి వరకూ ఊరేగించారు. పూజల అనంతరం లంకాదహనం జరిపే మైదానం వరకూ ఊరేగించారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి లంకాదహణం చేశారు. కళ్ళు మిరుమిట్లు గొలిపే బాణాసంచా పేల్చి లంకాదహనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో ఉరవకొండ పట్టణ పరిసరాలన్నీ జనసందోహంగా మారాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి శ్రీచెన్నబసవ రాజేంద్రస్వామి, ఉత్తరాధికారి శ్రీకరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకి మఠం పీఠాధిపతి కల్యాణిస్వామి, సహాయ కమిషనర్ రాణి, అర్చకులు, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

అనంతపురం : జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడా ఛైర్మన్ టిసి వరుణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం నగరంలోని సాయినగర్ నిత్య బ్లడ్‌బ్యాంకులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని టిసి వరుణ్ మాతృమూర్తి నీరజ ప్రారంభించారు. ముందుగా ఉదయం కోర్టు రోడ్డులోని వరదాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కమలానగర్ నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అంకే ఈశ్వరయ్య, కుమ్మర నాగేంద్ర, జయమ్మ, అవుకు విజయకుమార్, మేదర వెంకటేష్, హుస్సేన్, కుమ్మర మురళి, విశ్వనాథ్, సంపత్, ఆకుల అశోక్, సంతోష్, వీరమహిళలు దాసరి సరిత, శైలజ, శరణ్య, మహేష్‌యాదవ్, మల్లి, ప్రసాద్, గోవర్ధన్, ఉదయ్, విజయ రాయల్, సోము, బాబు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

సరుకులను అందజేస్తున్న నిత్యసురభి ట్రస్టు అధినేత్రి నిర్మలమురళి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఓ పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులను అందజేసినట్లు ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎన్.నిర్మలమురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రస్టు సభ్యులు సౌదామణి మనవడు తనవ్ పుట్టినరోజు సందర్భంగా నగర శివారులోని అమీన కుటుంబానికి 32 రకాల నిత్యవసర వస్తువులు, రూ.వెయ్యి నగదు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో ఆరుగురికి ఉద్యోగావకాశం

అనంతపురం : రుద్రంపేట పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో ఆటోమొబైల్ సంస్థ 'మారుతి సుజుకీ' నిర్వహించిన జాబ్‌మేళాలో ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇసిఇ (ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులకు సర్వీస్ అడ్వైజర్ హోదాలో ఉద్యోగాలు లభించాయి. వీరికి సంవత్సరానికి రూ.1.44 లక్షల వేతనం లభించనుంది. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శ్రీ బాలాజీ విద్యాసంస్థల ఛైర్మన్ పల్లె వెంకట కృష్ణకిషోర్, కోశాధికారి పల్లె సింధూరారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ టి.శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి కె.శ్రీకాంత్‌రెడ్డి, శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాంగణ నియామకాల అధికారి బాబా ఫక్రుద్దీన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిఎస్ఎస్ వైభవ్, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

గుంతకల్లు : దివంగత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, ప్రగతిశీల మహిళా సంఘం నియోజవర్గ కార్యదర్శి ఆశాబీ, పట్టణ కార్యదర్శి మాబూనీ, ఐఎఫ్‌టియు పట్టణ అధ్యక్షులు హనుమంతు, కమిటీ సభ్యులు రామదాస్, నారాయణ, బాషా, గోపీ, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

'యువత పోరు'ను విజయవంతం చేద్దాం

పోస్టర్లను విడుదల చేస్తున్న వైసిపి నాయకులు

కళ్యాణదుర్గం రూరల్ : వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలో వైసిపి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం కంబదూరు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కన్వీనర్ కదిరిదేవరపల్లి హనుమంతురాయుడు, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, నీలకంఠప్ప, సర్పంచి పద్మావతి తిమ్మప్ప, డాక్టర్ బొమ్మయ్య, మీసేవా నిర్వాహకులు కుమార్, మల్లూరి వెంకటేశులు, కిరణ్, అనిల్‌కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ విడపనకల్లు మండల కన్వీనర్ డోనేకల్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం విడపనకల్లు మండల పరిధిలోని డోనేకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో విడపనకల్ మండలవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు మంతప్ప, శేఖర్, కమరసేదు శివన్నరెడ్డి, మారెన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి : ఎడిఎ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిఎ లక్ష్మానాయక్

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు జారీ చేస్తున్న విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాయదుర్గం ఎడిఎ లక్ష్మానాయక్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బొందనకల్లు (రాతిబావి వంక), కొంతానపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే వివిధ రకాల పథకాలు రాయితీలు పొందాలంటే 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి అన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రాయితీలు, పెట్టుబడి, ఎరువుల రాయితీలు, పంటల బీమా పంటలకు కనీస మద్దతు ధర, పంటల రుణాలు, వివిధ రకాల వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖల సేవలకు ఈ నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. విశిష్ట సంఖ్య నమోదు చేసుకునేందుకు రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, వన్‌బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్‌కు లింకైన ఫోన్ తీసుకొని రైతు సేవాకేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇకపోతే ప్రభుత్వం కందులను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందన్నారు. రైతులు మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, మహేంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, ఎంపిడిఒ భాస్కర్

మాట్లాడుతున్న తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య

ప్రజాశక్తి-శింగనమల

వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, ఎంపిడిఒ భాస్కర్ సూచించారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా గంటన్నరసేపు ఆలస్యంగా ప్రారంభమైంది. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యోగేశ్వరి అధ్యక్షతన సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఏ ఒక్క గ్రామంలో తాగునీటి సమస్య ఉండకూడదన్నారు. అలాగే విషజ్వరాలు ప్రబలకుండా డ్రైనేజీలను శానిటేషన్ చేయించాలన్నారు. ఎక్కడైనా పైపులు లీకేజీ ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో గుమ్మేపల్లి సర్పంచు డేగల లలితమ్మ, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి-గుత్తి

క్రీడల్లో రాణించిన విద్యార్థిని మంగళవారం పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఈనెల 1న ఓపెన్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నీలో గుత్తిలో ఉన్న పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాలలో చదువుతున్న నాల్గవ సెమిస్టర్ విద్యార్థి బి.గ్లాడ్ స్టోన్ ఓపెన్ లాన్ టెన్నిస్ డబుల్స్ లో ద్వితీయ స్థానం, సింగల్‌లో ద్వితీయ స్థానం సాధించి రన్నర్స్‌గా నిలిచాడు. దీంతో పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. శ్రీసాయి క్యాంపస్ సిఇఒ ఎ.శ్రీరాములు, శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం ఉందన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలను కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.